ప్రేతం ప్రేమ

ఏ. వీ. మోహన్రావ్

"శాంతా! మనింటికి వచ్చేశాం! లే! లే!!" భుజంపైన తడుతూ వారు పెద్దగా అరవడం గమనించాను.

కళ్ళు నులుముకుని తెరచి చూశాను. నల్లని చిక్కటి చీకటి రాక్షసిబొగ్గు రాసులు పేర్చినట్లుంది. పదడుగుల ఎత్తున్న పాత కాంపౌండ్‌గోడ మసకగా కనుపించింది. ఇల్లు మాత్రం కనుపించ లేదు. దిగాను. లోపల్నుండి లాంతరుతో పనివాడు వచ్చాడు. వాడు, నేను, మావారు, డ్రైవరూ, కలసి కార్లో తెచ్చిన సామా నంతా దించి ఇంట్లోకిచేర్చాం.

దాన్ని ఇల్లు అని అనేందుకు నాకు నోరాడడంలేదు. పాడు పడ్డ కోటలాగుంది. చుట్టూవున్న గదుల గోడలు విరిగి పడి

వున్నాయి. మధ్యనున్న ఐదారు గదులు ఒకమోస్తరుగా వున్నాయి. కరెంటులేదు. లాంతర్లు మాత్రం వెలుగుతున్నాయి.

"ఎలావుంది మనఇల్లు?" అడిగారు వారు.

"ఇదిఇల్లా! దెయ్యాల మఠంలా వుంటేను." అన్నాను. బిక్కచచ్చిపోతూ భయంతో.

"ఛా! అవేంమాటలు, ఈ మధ్య దీన్ని ఎవ్వరూ ఉపయోగించనందువల్ల ఇలా వుండిపోయింది. మనంమకాంపెట్టాంకదూ వారం రోజులకెలా కల కల లాడుతుందో నువ్వే చూస్తావు." అన్నారు.

ఈ ఇంటి నివాసం నాకు క్రొత్తసమస్యల్ని, వింతభయాల్ని తెచ్చి పెడుతుందన్న ఊహగానమేదో నా మెదడు చెయ్యడం ప్రారంభించింది.

సామాన్లనన్నీ అక్కడపడేసి, పడకకోసం తయారు చేసిన గదిలోకి చేరాం, దాని కిటికీ తలుపులు తీసివున్నాయి. వెనక పెద్ద పెద్ద చెట్లు తలలు విరబోసుకొని నృత్యం చేస్తున్న దయ్యాల్లా వున్నాయి. కాలువ నానుకునే ఇల్లు తగలడడంతో లాకుల పైనుంచి క్రిందికి దూకే నీళ్ళు కూడా విపరీతంగా శబ్దంచెయ్య సాగాయి.

"ప్రయాణంతో అలసిపోయివుంటావ్! హాయిగా పడుకొని నిద్రపో!" అన్నారు వారు మంచమెక్కుతూ.

"భయంగా వుందండి!" ఆగలేక అన్నాను.

"ఎందుకు?"

తెలీడంలేదు! చుట్టూ దయ్యాలేవో తిరుగుతున్నట్లున్నాయి." అన్నాను వార్ని ఘట్టిగా వాటేసుకొని.

"పిచ్చిదానా! నువ్వు కాస్త పిరికిదానిలాగున్నావ్. నేను మేలుకునేవుండి నిన్ను నిద్రపుచ్చుతాను" అన్నారు.

నాకు తెలీకుండా వార్ని పట్టుకుని పోతాయేమో మానంవేసింది.

అందుకే "నేనూ మేలుకుంటాను." చెప్పాను.

ఆయనకుకాస్త చిరాకుగా, కోపంగా, అసహనంగా, తోచింది, నామాటలు, చేతలు ఆయన్ని మరీ వి బాగుండదని దిండు పైన వాలాను. కళ్ళు మూసుకున

తెల్లవారింది. నిద్రలేచాను. వారుకనిపించలేదు. దిగి హాల్లోకివచ్చాను. అక్కడ కూర్చుని సిగరేట్ కాలుస

"రా! కూర్చో! బాగానిద్రపట్టిందా?" అడిగారు

"ఊఁ!" అంటూ తలూపాను.

"దయ్యాలేమన్నా కనిపించాయా?"

"లేదు!"

"రాతంత్రా భయంగావుందని నా ప్రాణాలుతో ఇప్పుడయినా తెలిసిందా ఇక్కడ దయ్యాలు లేవని. నాక ఆనందంగావుంది." అన్నారువారు. ఆ తర్వాత, బట్టల కుని లాకులవద్దకు వెళ్ళిపోయారు.

పగలంతా ఊళ్ళోనుంచి ఎవరెవరో వచ్చారు. చూచారు. మాట్లాడించారు. వెళ్ళిపోయారు. సా కాబోతూండగా కాబోలు, నలభై సంవత్సరాల పై విధవరాలు వచ్చింది, నన్ను చూసేందుకు.

"అబ్బాయిలేడా?" అడిగింది ఆమె.

"లేరండి!" అన్నాను.

"పోనీలే! నేను నిన్ను చూడాలని వచ్చాను. రాత్రినచా కొత్తగా కాపురానికి వచ్చావు. ఈ దయ్యాల కొంపలో పెట్టావేమువమ్మా? ఇక్కడికి ఊరు మైలుంది. కాడు దగ్గరేవుంది. అబ్బాయేమో పనులంటూ రాత్రుళ్ళు

సరిగ్గా ఇంటిపట్టున వుండడు. ఒక్కదానివి బిక్కు బిక్కుమని ఎలావుంటావమ్మా!" అడిగిందామె కూర్చుంటూ.

"మీరెవరమ్మా!" అడిగాను అర్థంగాక.

"నా పేరు పూటకూళ్ళ పేరమ్మ! నిన్నటిదాకా అబ్బాయి నాతోనేవున్నాడు. తిండీ తిప్పలు నేను చూశాను." అందావిడ కాస్త గర్వంగా.

"మరి మీరే చెప్పలేక పోయారా?"

"చెప్పాను. చెవినిల్లుగట్టుకొని మరీ పోరాడాను. మొండి ఘటం, దయ్యాలు గియ్యాలు లేవంటాడు. కానీ ఇక్కడమాత్రం దయ్యంఉంది. ఊళ్ళోవాళ్ళు చాలా మంది దాన్ని కళ్ళారా చూశారు.

"ఆ దయ్యం ఎవరిదో తెలుసాండీ!" అడిగాను

"ఏమోనమ్మా! నాకేం తెలుసు? నేను చూచానాపెట్టానా? ఊళ్ళో అందరూ అనుకుంటూ వుంటే చెప్పాను, అయినా మీ ఆయన పట్టుదల కాకపోతే ఊళ్ళో ఇళ్ళు కరువయినాయా?." దీర్ఘంతీసింది పేరమ్మ.

"ఇక్కడయితే వారిఉద్యోగానికి అనుకూలంగా వుంటుందని ఏర్పాటు చేశారులాగుంది." అన్నాను.

ఎందుకయినా తోడుగా ఎవర్నన్నా పెట్టుకో, అబ్బాయి రాత్రనక పగలనక తిరుగుతూంటాడు. నీకు ధైర్యంగా ఉంటుంది. ఓపికలేకుండా వున్నపుడు నాదగ్గరకు మనిషినిపంపు. కారియలో పెట్టిపంపుతాను భోజనం!" అంది పేరమ్మ.

"అలాగేనమ్మా!" అన్నాను.

ఆ తర్వాత ఆమెవెళ్ళి పోయింది.

పన్నెండేళ్ళ కుర్రాడొకడు వచ్చి దూరంగా నిలబడ్డాడు ముందు.

"ఎవరుబాబూ నువ్వు!" అడిగాను.

"అయ్యగారు పంపారు." చెప్పాడు చేతులు కట నేలచూపులు చూస్తూ.

"ఎందుకు?"

"ఇక్కడ మీకు సాయంగా వుండేందుకు. చెయ్య పనల్లా చెయ్యడానికి." అన్నాడు.

"అలాగే! నీపేరేంటి?"

"సత్తెప్ప!"

"బాగుంది.,, అంటూ వాడికి చెయ్యవలసిన పనుల చిన్నవి పురమాయించి లోనికి వెళ్ళాను.

ఈ ఇంట్లో ఇంతకుముందు ఎవరువున్నారో కానీ

చాలా ఛండాలంగా తయారుచేశారు. తెల్లటి గోడల మరకలు, సిగరెట్లు ఆర్పిన నల్లని గుర్తులు, తాంబూ నమిలి ఉమ్మినట్లుగా ఎర్రటి గుర్తులు కనుపించాయి. తెల్లసున్నం తెప్పించి వెల్ల వేయించాలని తీర్మానించు కొ

ఇల్లంతా మొత్తం ఆరుగదులు క్రింద మూడు పైగదులకు తలుపులులేవు. సాలెగూళ్ళు పట్టివున్నాయి. పోయిన క్రసామాను, వాడిపారేసిన సీసాలు, పాత డ మొదలైన చెత్తంతా పైనేవుంది. క్రింద భాగంలో మూడు గదులే శుభ్రంగా వున్నాయి. మిగిలినవి అస వున్నాయి.

దయాలగురించి పేరమ్మ చెప్పిన, కబుర్లు గుర్తొ ఏదైనా ఇల్లు పాతబడితే అందరూ దయ్యాల కొంపని అన ఊళ్లో కూడా విన్నాను. అలాగే ఈ యింటి గురించి ప్ర చేస్తున్నారేమోనని పించింది. ముందు రోజా రాత్రి భయపడ్డాను. ఇప్పుడు కాస్త ధైర్యం పెరిగింది.

ఇంకొంత ధైర్యంగా వుండగలనన్న ఆశకలిగింది.

అప్పచెప్పినపని పూర్తిచేసివచ్చిఎదురుగా నిల్చున్నాడుసత్తెప్ప, మరోపని చెప్పమన్నట్లు.

"సత్తెప్పా?" పిలిచాను.

కళ్ళు పెద్దవి చేసుకొని "అమ్మా" అంటూ పలికాడు.

"నీదీవూరేనా?" అడిగాను.

"అవును, ఆలాకుల దగ్గర కాపలాకాసే కామయ్యే మా అయ్య. అయ్యగారు మనిషికావాలంటే మా అయ్యే చెప్పాడు, వెళ్ళి అమ్మగారికి తోడుండమని." అన్నాడు వాడు.

ఈ ప్రాంతలవాడు కాబట్టి ఈపాడుబడ్డ దయ్యాలకొంప గురించి వివరాలు వాడి ద్వారా రాబట్టవచ్చు ననుకున్నాను.

"చిన్నప్పట్నుంచి ఇక్కడే వున్నావా?" అడిగాను.

ఉన్నానన్నట్లు తలూపాడు.

"ఈ ఇంట్లో ఇంతకు ముందు ఎవరుండేవారు?"

"ఎవరూలేరమ్మా! పోయిన ఏడు ఎవరో కార్లోవచ్చారు. మా అయ్యను అడిగినారు నాల్రోజులు వుంటామని, అయ్య చెప్పాడు ఇల్లు తనదికాదని. తాళాలు మాత్రం వున్నాయి. దాని యజమాని దేశంలో లేడని మా అయ్య చెపుతుంటే విన్నాను. వాళ్ళు వందరూపాయ లిస్తామనిచెప్పి, తాళాలు తీసుకొని వెళ్ళి పోయారు. నాల్రోజులున్నారు. వాళ్ళకు ఊళ్ళోనుండి కారేజీలో అన్నం నేనే తెచ్చిపెట్టాను. సీసాలు పెట్టుకుని తాగుతూ వుండేవాళ్ళు. పాడువాసన కొట్టేది. ముక్కు మూసుకొని వచ్చే వాణ్ణి!" అన్నాడు సత్తెప్ప!

"వాళ్ళు ఎన్నిరోజులున్నారో తెలుసా?"

వారంరోజులున్నారు. తర్వాత వెళ్ళిపోయారు. ముందామె వెళ్ళిపోయింది. ఆ తర్వాత ఆయన వెళ్ళాడు నాకు పది రూపా

యలు ఇచ్చి వెళ్ళాడు.''

అలాగా!'' అన్నాను. కలసి వచ్చిన వాళ్ళు విడివిడిగా ఒకరు ముందూ మరొకరు వెనుక ఎందుకు వెళ్ళవలసి వచ్చిందో అర్థం గాలేదు. ఏదైనా ప్రణయకలహం వచ్చిందేమో ననుకున్నాను.

''ఆమె వెళ్ళేప్పుడు నీకు ఎంతిచ్చింది.?''

''నేను చూడలేదు ఆమెపోవడం! చూసివుంటే వసూలు చేసేవాణ్ణి!'' అన్నాడు సత్తెప్ప.

''భోజనం ఎక్కడ తెచ్చేవాడివి?''

''పేరమ్మ దగ్గర,''

''వాళ్ళదేవూరో తెలుసా?,, అడిగాను.

తెలీదమ్మా! మాటకు ముందు బెజవాడ పోతేగాని దొరకవు. అంటూ వుండేవాడు ఆయన.''

''వాళ్ళపేర్లు తెలుసా?.,

''తెలీదమ్మా! ఇంగ్లీషులో పిల్చుకునేవారు. కానీ ఒకటి మాత్రం నిజం. వాళ్ళు మొగుడూ పెళ్ళాలు మాత్రంకాదు. లేచొచ్చిన రకం,'' ఘంటా పథంగా చెప్పాడు.

అంతచిన్న వెధవకు కూడా మొగుడూ పెళ్ళాలెలావుండాలో వుంటారో తెలిసినందుకు ఆశ్చర్య మేసింది.

మావారు రాత్రి ఎనిమిదింటికి వచ్చారు. వారికేసి వీధిలోకి చూస్తూ గుమ్మం పైన నిలుచున్నాను.

ఇద్దరం భోజనాలు చేశాం.

ఎవరెవరు వచ్చిందీ ఏంచెప్పిందీ అంతా ఏకరువు పెట్టాను వారికి పేరమ్మ పేరు కూడా చెప్పాను.

''ఆముండకు రెండో పనిలేదు. పనిగట్టుకొని వచ్చి పాడు కబుర్లుచెపుతుంటుంది. ఈసారివస్తే గుమ్మంలోంచే తరిమెయ్'' అన్నారు.

వారు లేచిబట్టలు తొడుక్కోవడం ప్రారంభించారు. గమనించాను.

"శాంతా! రాత్రికి బహుశా నేను రాలేను కాలవకు నీళ్ళు వదలాలి ధైర్యంగా వుండు." అన్నారు.

"నాకు భయంగా వుందండీ! వెళ్ళి త్వరగారాకూడదూ?" అడిగాను దీనంగా

"వీలైతే వస్తాను. నిద్రపట్టిందాకా కాస్త గుబులుగా వుంటుంది. ఆ తర్వాత అంతా సర్దుకుంటుంది. తెల్లారేలోగా నేనెటూ వచ్చేస్తాగా? తలుపులు ఘట్టిగా గడియ పెట్టుకొని పడుకో!" అంటూ కదిలారు.

ఏంచెప్పినా వారు ఆగరని అర్థమయ్యాక నోరుమూసుకుని చూస్తూ నిలుచున్నాను. ఆ తర్వాత వార్నిసాగనంపి లోనికొచ్చి తలుపులు బిడాయించుకుని మంచంపైన పడుకున్నాను.

పాతనవలేదో వుంటే చదువుతూ౦డి పోయాను. అందులోనూ దయ్యాల కథలేవున్నాయి. దూరంగా విసిరేశాను. గంట పదకొండయింది. నిద్రరావటంలేదు. బలవంతంగా కళ్ళు మూసుకున్నాను.

ఏదోడబ్బాలు దొర్లిపడ్డ శబ్దమయింది. లేచి కూర్చున్నాను. వాటిని తన్నుకుంటూ బలంగా పడుతున్న కాలిఅడుగుల శబ్దం వినవచ్చింది. అల్మైరాలు తెరిచినట్లు, పెట్టెలు కదిలించినట్లు టేబుల్ డ్రాయర్లు లాగిమూసినట్లు శబ్దాలువిన్పిస్తున్నాయి. దొంగెవరన్నా లోనికి వచ్చాడేమోననిపించింది. తలుపు తీసుకుని వెళ్ళిచూద్దామనుకున్నాను. ధైర్యం చాలలేదు, సత్తెప్పను పిలుద్దామనుకున్నాను. నోరురాలేదు.

వారువుండి వుంటే బాగుండేదనిపించింది. ఆ అల్లరి చేస్తున్నది ఏదో ప్రేతమే అయివుంటుందనిపించింది. ఇలాటి

కొంపలో, ఎన్నోరోజులు సజీవుగా కాపరం చెయ్యగలననిపించడం లేదు, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని, ఆంజనేయ దండకం చదువుకొంటూ, కూర్చున్నాను.

మళ్ళీ ఎవరో కదలిన శబ్దమైంది.

తలుపులు మూసి వుంచానుగాబట్టి దొంగయితే లోనికి రావడం అసాధ్యం దయ్యమయితే తలుపుల్తో పనేలేదు. ఆగదిలో పనిముగించుకొని నా గదికి వస్తుందేమోనని గోడకానుకుని. చీకటిని చీల్చిచూస్తున్నాను.

తలుపులోంచి, పల్చటి తెల్లబట్టల్లోవున్న అందమైన స్త్రీ ఆకారం లోనికి రావడం కనుపించింది. తలంతా విరబోసుకొని వుంది. పొడవాటి నల్లటి వెంట్రుకలు, భుజాలపైగా ముందుకు పడి ఛాతీ భాగాన్ని కప్పి వేస్తున్నాయి. కళ్ళు జ్యోతుల్లా వెలుగుతున్నాయి.

నాకళ్ళు మెల్లగా ఆదయ్యం కాళ్ళకేసి తిరిగాయి. పాదాలు ముందుకున్నాయోలేదో చూచేందుకు. చీరకుచ్చెళ్ళు పూర్తిగా కప్పివేసివున్నాయి పాదాల్ని. నాకేం కనుపించలేదు.

నాకు గుండెపోటు ఎక్కువయింది. శరీరం చెమటలుపట్టుకొచ్చింది. ఏడుపు తెలీకుండానే వచ్చింది.

అరచేతుల్తో కళ్ళురెండూ ఘట్టిగా మూసుకుని భోరుమని ఏడ్చాను. అంతే తెలుసునాకు. ఆదయ్యం ఏమయిందీ తర్వాత తెలీదు.

మళ్లీ కళ్ళు తెరిచేసరికి నాతల మావారి తొడలపై వుంది.

"ఎలావుంది శాంతా?" అడిగారు ఆప్యాయంగా.

"మీరు చెప్పాలి! నేనుబ్రతికున్నానా"

ఛీ! అవేంమాటలు, లక్షణంగా వున్నావ్!"

"ఇలానన్ను ఆదయ్యం ఎన్నోరోజులు వుండనివ్వదు. మీరు

లేకుండా వుండటం గమనించి వచ్చిపైనబడి పీక్కుతిని తీరు తుంది'' అన్నాను లేచికూర్చుంటూ.

ఆయన మాట్లాడకుండా నాకు సపర్యలు చేయసాగారు.

ఆయన పెట్టి తెచ్చిన వేడివేడి కాఫీ ఇద్దరం సేవించాము.

తెల్లవారిందాకా జాగారం చేశాం మేలుకునే.

రాత్రి నిద్రసరిగా లేక పోవడంతో కాస్త ఆలస్యంగాలేచాను ఇంట్లోవారు కనిపించలేదు. వంటగదిలోకి వెళ్ళిచూశాను. ఫ్లాస్కులో కాఫీ పోసివుంచారు కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ త్రాగాను.

సత్తెప్ప హాజరుగా వచ్చినిలుచున్నాడు.

డబ్బులిచ్చి, ఊళ్ళోకెళ్ళి కూరగాయలు తెమ్మనాను. సంచీ తీసుకుని వాడు వెళ్ళిపోయాడు.

నేను వంటింట్లో పనిచేసుకుంటూండి పోయాను.

బయట జీపు ఆగిన శబ్దమైంది.

ఇంజనీరుగారొచ్చారేమోననుకుంటూ ముందు గదిలోకి వచ్చాను.

మావారుముందూ, వారివెనుక బుర్రమీసాలు త్రిప్పుకుంటూ లావుపాటి పొట్ట ఊపుకుంటూ వస్తున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ కనుపించాడు.

''శాంతా! కాఫీ తీసుకురా!'' అరచారుమావారు.

గబగబ కాఫీ కలిపి రెండుకప్పులు పోసుకుని వచ్చాను గదిలోకి.

''నా భార్యశాంత!'' అంటూనన్ను పరిచయం చేశారు. నమస్కరించాను.

''ఇన్‌స్పెక్టర్‌రాయుడుగారు?'' అన్నారు మావారు వార్ని చూపించి.

"కూర్చోవమ్మా!" అన్నాడాయన.

"నేను కూర్చున్నాను."

మిస్టర్ సుధాకరం! బెజవాడలో పేరు పడ్డ కంట్రాక్టరు కనకయ్య గారమ్మాయి కమల సంవత్సరం క్రితం అంతర్ధానమైంది. ఆమె ఆచూకీకోసం ఇన్నాళ్ళు ప్రయత్నించాం. దొరకలేదు. ఆమెను వాళ్ళ యింటికెదురుగా వుండే సుబ్బారావనే జులాయి వెధవ లేవదీసుకుపోయి వుండొచ్చన్న అనుమానంతో అతన్ని అరెస్టుచేశాం. తనకేమీ తెలీదంటూ మొత్తుకున్నాడు. ఆమె ఫోటోలు పేపర్లోవేశాం. ఎవ్వరూ ఆచూకీ చెప్పలేక పోయారు. అంటూ ఆగాడు రాయుడు.

"అయితే నాకెందుకు చెప్తున్నారీ గొడవ?" అడిగారు మావారు.

"ఆమెలాంటి మనిషి మందపాటి కొచ్చినట్లు, కొన్నాళ్ళు ఈ బంగళాలోనే మరొక మగాడితో వున్నట్లు రెండు నెలల క్రితం ఆచూకీ వచ్చింది. దాని నిజానిజాలు కనుక్కుందామని వచ్చాను.,, అన్నాడు ఇన్స్పెక్టర్.

"నేనా! నాభార్య ఇక్కడికొచ్చి రెండ్రోజులయింది. ఈ ఇంటితాళాలు నాదగ్గర పనిచేసే కామయ్యదగ్గరుంటాయి. వాడే నన్నిక్కడ వుండమన్నాడు. మీరుకావాలంటే ఇల్లంతా సోదా చేసుకోండి!" అన్నారువారు.

"థాంక్స్!" అంటూ లేచిలోనికి వెళ్ళారు. నేను అక్కడే వుండిపోయాను. మావారు మాత్రం వెంటవెళ్ళారు. గంట తర్వాత తిరిగి గదిలోకి వచ్చారు.

"సుధాకరంగారూ! ఈ ఇంట్లో ఏదైనా హత్యజరిగి వుంటుందని మీ కనిపించిందా?" అడిగాడు రాయుడు.

నాకు దయ్యంగురించి చెప్పాలనిపించింది. నోరునొక్కు

కున్నాను. పోలీసులతో ఎందుకైనా కాస్త జాగ్రత్తగా వుండడం అవసరమని.

"ఆ అని నాకేం అనిపించలేదండీ!" అన్నారువారు.

"వస్తాను, మీ సర్వెంట్ కామయ్యను కలుసుకోవాలి! కాస్త వెంటరండి!" అంటూవార్ని వెంటబెట్టుకొని వెళ్ళిపోయారు. మావారిరాకకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాను.

సత్తెప్ప కూరలు తెచ్చాడు. అన్నితీసి లోపల పెట్టుకొని మళ్ళీవచ్చి కూర్చున్నాను. సత్తెప్ప నిలుచునే వున్నాడు.

"పోలీసులొచ్చార్రా!" అన్నాను

"ఎందుకమ్మగారూ!" అడిగాడు వాడు.

"ఎవరో అమ్మాయి కనపడలేదట. ఆమె ఇటువేపువచ్చిందేమోనని వాకబు చేస్తున్నారు. ఆమె ఫోటో కూడా తెచ్చారు. మీ నాన్నదగ్గరకు వెళ్ళారు." అన్నాను

వాడు ఏంమాట్లాడలేదు.

"ఇంతకుముందిక్కడ దిగారనిచెప్పావే, వాళ్ళలోని అమ్మాయి ఫోటోచూస్తే మళ్ళీగుర్తు పట్టగలవా?" అడిగాను.

"ఒక్కదెబ్బకు గుర్తుపడతాను. ఆమె కళ్ళు, ముక్కు, మెడ నవ్వు, మొత్తం గుర్తేనమ్మగారూ!" అన్నాడు హుషారుగా

అంతలోనే మావారు రావడం చూశాను.

"కామయ్య కలిశాడా?" అడిగాను ఆత్రుతగా,

"కలిశాడు! ఫోటోచూపించాం?" అందులోని అమ్మాయిని వాడు చూడలేదన్నాడు. ఊరంతా ఆ ఫోటో చూపించాడట రాయుడుగారు. ఎవ్వరూ చూడలేదన్నారట. కానీ ఆ ఫోటోలో వాళ్ళిద్దరూ రైలుదిగగా చూశానని స్టేషనుమాస్టరు చెప్పాడట.

అంతా అయోమయంగావుంది.'' అన్నారు.

నాకావిషయంలో ఉత్సహించచ్చి పోయింది.

''సరే రండి!'' లోనికి అన్నాను.

సత్తెప్పకు ఆరుబైట చెట్లక్రింద పడిన చెత్తంతా చిమ్మమని పురమాయించాను.

అర్ధరాత్రి 'ధన్'మని శబ్దమైంది. భయంగా లేచికూర్చున్నాను. మా వారుగుర్రుపెట్టి నిద్రపోతున్నారు. తట్టిలేపాను, లేచిఏమిటని అడిగారు.

''జాగ్రత్తగా వినండి ఏదో పడ్డట్టు ధన్‌మని శబ్దమయింది ఆ దయ్యం రాత్రికూడా ఇదే టయిమ్‌కు వచ్చింది. అక్కడేదో వెతుకుతుంది. ఆ తర్వాత ఇక్కడికొస్తుంది.'' అన్నాను రహస్యంగా వారిచెవిలో నోరుపెట్టి.

''నీ మొహం! ఉండు వెళ్ళిచూసొస్తాను.'' అంటూ మంచం దిగారు.

వద్దంటూవెళ్ళి కాళ్ళకు అడ్డంపడ్డాను. ఆయనకు వెళ్ళి చూసిరావాలనివుంది. నేను మాత్రం ససేమిరా వీలులేదన్నాను. విసుగ్గా వచ్చి మంచంపైన కూర్చున్నారు.

నేను మాత్రం వార్ని అనుకుని కూర్చుని గుమ్మం కేసి చూడసాగాను ముందురోజు రాత్రిలాగే నా గదిలోకి దయ్యం వచ్చింది. తెల్లటి బట్టలు కట్టుకొంది, జుట్టు విరబోసుకుంది కళ్ళు జ్యోతుల్లా వెలుగుతున్నాయి.

''ఏమండీ! వచ్చింది.'' అన్నాను మెల్లగా దయ్యంపైన దృష్టినిలిపి.

''ఏమిటి?'' అడిగారు వారు ఎప్పటిలాగే విసుగ్గా.

''దయ్యమండీ! అదిగో చూడండి!'' అంటూ గుమ్మంకేసి చూపించాను.

వారు మంచంమీద ముందుకు జరిగి చూశారు.

"నీమొహం! ఈ గదిలో చీకటితప్ప మరేం కనుపించడం లేదు. దయ్యం గదిలోకాదు నీ మదిలో వున్నట్లుంది. అర్థంలేని భయాల్తో నా నిద్రపాడుచేశావ్!" అన్నారు కోపంగా

వారా మాటలంటూన్నప్పుడు నా కళ్ళముందు దయ్యం నిలుచునేవుంది. ఆమె ముఖంకేసి నిశితంగా చూశాను. అందులో ఏవిధమైన భావంలేదు. శూన్యంగావుంది చూపులు మాత్రం నన్ను శల్యపరీక్ష చేస్తున్నట్లున్నాయి. కనురెప్పలు మనకులా మూతపడటంలేదు. అంతకుముందుదాకా కలిగినభయంస్థానంలో ఒకవిధమైన ధైర్యం చోటు చేసుకుంది.

మావారు విసుగెత్తి అటుతిరిగి పడుకున్నారు.

నేను మంచందిగాను. దయ్యందగ్గరకు వెళ్దామని అడుగు వేశాను .ఆ దయ్యం అడుగు వెనక్కివేసి తలుపునానుకొని నిలుచుంది.

"ఎందుకు ఇలా వెంటబడి వేధిస్తున్నావ్? నీకేంకావాలి?" అడిగాను.

ఆమె ముఖంలో విషాదచ్ఛాయలు అలము కోవటం గమనించాను. కళ్ళు ఆర్ద్రమయినాయి. ముక్కుపుటాలు లావెక్కాయి. ఆ దయ్యం పెద్దగానవ్వి వెనక్కి వెళ్ళిపోయింది. నేను వెంటాడబోయి ధామ్మని తలుపులకేసి తలకొట్టుకొన్నాను దిమ్మ తిరగటంతో! "అమ్మా" అని గావుకేక పెట్టాను' ఆ అరుపుకు లేచినారు నా దగ్గరకొచ్చి నిలబడ్డారు.

"ఏమయింది? ఆ దయ్యం కొట్టిందా?" అడిగారు.

"లేదు! నేను చూడకుండా తలుపుకేసి తలమోదుకున్నాను,,

"ఏం పిచ్చిపటిందా?,,

"కాదండీ! దయ్యం ఎందుకో కనీళ్ళు పెట్టుకుంది.

ఓదారుద్దామని వెళ్ళబోయాను. అంతే! తలుపు తెరిగింది." చెప్పాను.

"దయ్యాలంటే! భయపడే నువ్వు వాటికళ్ళు తుడుద్దామని బయలుదేరావా? పరవాలేదు. ఇకనేమ రాత్రిళ్ళు ఇంట్లోపడుకో కున్నా నీకేంభయముండదు.,, అన్నారు వ్యంగ్యంగా మావారు.

నేనేం జవాబు చెప్పకుండా వచ్చి మంచంపైన వాలాను.

మళ్ళీఇద్దరం పడుకున్నాం.

ఆ దయ్యం ఈ ఇంటిని వదలకుండా ఎందుకిలా తిరుగుతుందాని ఊహించసాగాను. ఏదైనా ఇష్టమైనవస్తువుండి దాన్ని ఎవరూ కాజెయ్యకుండా కాపలా కాచుకుంటూ వుందేమోనని పించింది. పైగదుల్లో రాత్రిళ్ళు ఎందుకు శబ్దాలవుతున్నాయో తెలుసుకునేందుకు తెల్లవారాక ఓమారు వస్తువులన్ని కదిలించి చూడాలుని పించింది. ఆయన్ను అనుకుని పైనచెయ్యి వేసుకుని, పడుకుని కళ్ళుమూసుకున్నాను. నాకు తెలీకుండానే నిద్ర పట్టింది.

తెల్లవారిందాకా నాకు ఏవిధమైన అవరోధం కలగలేదు. హాయిగా నిద్రపోయను.

"బాబయ్యా !" అంటూ వచ్చాడు కామయ్య ప్రొద్దున్నే.

మా వారులేచి వెలుపలికి వెళ్ళి నిలబడ్డారు.

"ఘోరం జరిగింది బాబు!" అన్నాడు.

"ఏమిట్రా? ఏమయింది?"

"మా బుడ్డోడిని ఎవరో కాళ్ళు చేతులు కట్టి గడ్డి వాములో వేసి తగలెట్టారు దొరా! లేక లేక పుట్టినబిడ్డ, మగబిడ్డ!" గుండెలుపగిలేలా ఆర్తనాదం చేశాడు.

నా కడుపు తరుక్కుపోయింది.

సత్తెప్ప పని చేసింది రెండుదినాలే అయినా నాకు చాలా ఆత్మ

యుణ్ణి పోగొట్టు కున్నట్లుంది.

"ఎక్కడ జరిగిందిది, పోలీసులకు కబురు చేశావా?" అడిగాను.

"లేదుతల్లీ లేదు! తిన్నగా ఇక్కడికే వచ్చాను." అన్నాడు కామయ్య.

"ఏమండీ! అతనుబాగా కృంగిపోయి వున్నాడు. మీరు వెళ్ళి పోలీసుల్ని పిలుచుకుని రాగూడదూ—"అడిగాను.
మారు మాట్లాడకుండా వెళ్ళి పోయారు.

కామయ్యను మాటలతోనే ఊరడించాను.

అరగంటలో మావారు రాయుడిగార్ని వెంటబెట్టు కొచ్చారు.

కామయ్య జరిగిందంతా రాయుడికి చెప్పాడు. వినిచూస్తూ పోయాడు. అంతకు ముందురోజా తను ఫోటో చూపించడం, అమెను తను చూచానని చెప్పడం, గుర్తొచ్చింది.
ఆ పసిబాలుడి హత్యకూ, కమల అంతర్ధానానికీ, కారకుడొకడే అయివుండాలని పించింది రాయుడికి కమలను గుర్తుపట్టిన మిగిలిన వాళ్ళకూ్కడా కనువిప్పు కలిగించేందుకే అలా ఆపసివాణ్ణి దారుణంగా హత్య చేసివుండాలని పించింది.

ముగ్గురూ జీప్ఎక్కారు. కామయ్య దారి చూవుతూంటే రాయుడు డ్రైవింగ్ చేసుకుంటూ పోయాడు.

లాకులకు అరమైలు క్రింద మండపాటి పొలమేరల్లో వున్న గడ్డికుప్పలో నల్లటి నుసి కనుపించింది. మధ్యగా పరుశు ప్రీతి కాబడిన ఎముకలు మాత్రం మిగిలిన సత్తెప్ప కాయందర్శన మిచ్చింది.

"అసలేం జరిగింది! రాత్రి మీవాడు ఇంటికి రాలేదా?"

"లేదుబాబు! అమ్మగారు వచ్చింది. మొదలు అక్కడి కెళ్ళి పడుకుంటున్నాడు. అటువంటిది ఇంతాదాకా

ఎందుకు వచ్చారు ఏం జరిగిందో అర్థం కావటంలేదు!" కామయ్య అన్నాడు.

"సుధాకరంగారూ వాణ్ణి మీారు చూశారా?" అడిగాడు రాయుడు.

"బయట వరండాలో పడుకోమని దుప్పటిచ్చి, నేను లోనికొచ్చి పడుకున్నాను. ఆతర్వాత కామయ్య అరుపులకే నిద్రలేచాను. అంతాకన్నా నాకింకేం తెలీదండి!" చెప్పాడు సుధకరం!

అందరూ తిరగి ఇంటికి వచ్చారు.

రాయుడుగారు నన్నడిగారు సత్తెప్పగురించి.

నాకేం తెలీదని చెప్పాను. నిజంగా నాకేం తెలీదు కాబట్టి.

"రాత్రి ఇక్కడే పడుకున్నాడని చెప్పారు. ఎవరయినావచ్చి సత్తెప్పను తీసుకోని పోయివుండాలి. మీాకే విధమైన శబ్దం వినరాలేదా?" అడిగాడు రాయుడు.

లేదంటూ అడ్డంగా తలూపాం.

"ఎందు కయినా మంచిది. మీారు తగిన జాగ్రత్తలో ఉండండి! సతెప్పను అతిదారుణంగా ఎవరు చంపిందీ వాకబు చేసి ఉరికంభమెక్కిస్తాను త్వరలోనే!" అంటూ రాయుడు గారు బయలు దేరివెళ్ళి పోయారు.

"ఏమండీ!" పిలిచాను వార్ని.

ఏమిటన్నట్లు చూశారు.

"మనఇంట్లో రోజూ తిరుగుతున్న దయ్యం గురించి చెప్తే బాగుండేదేమో ననిపిస్తుందండీ రాయుడిగారికి, దీంతో పాటు దాని అంతుకూడా తేల్చు కుంటారువారు" అన్నాను.

"వాళ్ళు పోలీసులు. మంత్ర గాళ్ళుకాదు. పైగా ఆదయ్యే నేదో నీకు కనుపిస్తుంది తప్ప, నా జోలికి రావడంలేదు. ఆడ

పోలీస్తువస్తే తప్పు కనుపించదేమో?'' అన్నారు నవ్వుతూ.

ఆ విషయం చెప్పి లాభం లేదని అంతటితో మాను కున్నాను. వారు లాకుల దగ్గరకు వెళ్ళి పోయాక నేనేం చెయ్య వలసిందీ ముందుగానే నిర్ణయించుకున్నాను.

ఇంటిపని మొదలెట్టాను.

నా ఆలోచనలు రకరకలుగా పోతున్నాయి.

సత్తెప్ప దారుణమరణకాండ నన్ను కుదిపి వేసింది.

ఆ కమలెవరోగానీ, పోలీసువాళ్ళని నానాతిప్పలు పెడుతూంది.

ఆమె, ఈ దయ్యాల కొంపలో ఎవరితోనో లేచొచ్చి, ఎలావుండిందో, ఎంత సుఖమనుభవించిందో అర్థంకాలేదు.

పోలీసుల దగ్గరున్న ఫోటోల్లో, అందరూ కమలను పోల్చు కుంటున్నారు. వాళ్ళ అనుమానం మీద తెచ్చిన సుబ్బారావు ఫోటో చూసి పెదాలు విరుస్తున్నారు. అంటే ఆమె వెంట వచ్చిన వ్యక్తి వేరెవరో అయివుండాలి, వాళ్ళిద్దరూ ఇక్క డ్నుంచి ఎటో వెళ్ళి వుండాలి తప్ప గాలిలో కరగిపోయేందుకు అవకాశం లేదు.

ఇంత పెద్ద ఊర్లో ఎవ్వరూ ఆ విషయంలో సరయిన ఆచూకీ ఇవ్వలేక పోవడం విచిత్రంగా వుందనిపించింది.

మా ఇంట్లో తిరిగే దయ్యం సంగతి గుర్తొచింది.

ఓ మారు పైకి వెళ్ళి చూసి రావాలను కున్నాను. దయ్యాలు పగటి పూట తిరగవని ఎవరో చెప్పుకుంటుంటే విన్నాను. నేను చిన్నప్పుడు.

వార్ని సాగనంపి లోనికొచ్చాను.

విరిగి పోయిన మెట్లెక్క సాగాను.

కళ్ళకు బూజు అడ్డంగా వచ్చింది. దాన్నంతా చేత్తో

ప్రక్కకు నెట్టేసి పైకిచేరడం పెద్ద పనయింది.

మెట్ల కెదురుగా నున్న గదిమాత్రం ఒక మోస్తరుగానుంది.

తలుపులు తెరచి వున్నాయి ఆ రెండు ప్రక్కలా గదులు పైకప్పులుకూలి పోయున్నాయి.

ఎండకు ఎండి, వానకు తడిసిన తలుపుల్ని మెల్లిగా వెనక్కి నెట్టాను.

అ గదికి కిటికీలుగానీ, వెంటిలేటర్లుగానీ లేవు.

సాలెగూళ్ళు, బూజు, గదినిండావున్నాయి. వెనక్కి వెళ్ళి చిన్నలాతరు వెలిగించుకుని వచ్చాను, ఒక్కొక్కవస్తువునీ కదలించి చూడసాగాను. మధ్యలో నాకో అనుమానం వచ్చింది. రాత్రిళ్ళు పందికొక్కులేవైనా తిరుగుతుంటే చెక్కపెట్టెలు, డబ్బాలు కదలి శబ్దమయినాయేమోననిపించింది. ఎందుకయినా మంచిదని అన్నీకదలించిచూశాను. జాగ్రత్తగా సర్దిపెట్టి, అందంగా అమర్చి గది మధ్యభాగం ఖాళీచేశాను.

నాకేవింతవస్తువూ కనుపించలేదు. తలుపులు యథా విధంగామూసి తాళం కప్పవేసి, వచ్చేశాను.

గంటచూస్తే నాలుగయింది. పనిలో కాలం తెలియలేదు అంతసేపు నేనాగది సర్దుతూవుండి పోయానని తెలిశాక ఆశ్చర్యం వేసిందికూడా.

రాత్రికి ఏవిధమైన శబ్దం ఆగదిలోంచి వచ్చేందుకు వీలు లేదు. మనిషెవ్వరూ లోనికి పోలేరు! తాళం వేశాను కాబట్టి. మళ్ళీశబ్దమయితే అది ఖచ్చితంగా దయ్యంపనే అయివుండాలి.

స్నానంచేసి, వంటముగించి కూర్చున్నాను.

మళ్ళీ చీకటిపడింది. నిన్నటిలా ఇవాళభయం పుట్టలేదు. మావారు వచ్చారు. భోజనంచేశారు.బట్టలు తొడుక్కుంటూ వుంటే అడిగాను "వెలుపలికి వెళ్తున్నారా" అని.

"ఆఁ! ఇవాళ వెళ్ళకతప్పదు. లాకులు ఎత్తించాలి. అన్నారు ప్రాధేయపడుతున్నట్లు.

నేనేం మాట్లాడలేదు.

"పనికాగానే వస్తాను. తలుపులు గడియపెట్టుకో. ధైర్యంగావుండు." అంటూ వెళ్ళిపోయారు.

మళ్ళీ ఒంటరిదాన్నయి పోయాను

పన్నెండుగంటలదాకా నిద్రరాలేదు. మేలుకునే వున్నాను పైగదిలో శబ్దాలు ప్రారంభమయినాయి.

పరుపు క్రిందపెట్టిన టార్చి తీశాను. మెల్లగావెళ్ళి గది తలుపులు తెరచి ప్రక్కగది వద్దకు వెళ్ళాను. లైటువెలిగించాను మధ్యాహ్నం నేను వేసినతాళం కప్పవిరిగి క్రిందపడివుంది తలుపుల దగ్గరకంటూవెళ్ళి వెట్టాను. రాలేదు. అంటేలోపల్నుంచి గడియవేసి వుండాలనిపించింది.

దయ్యాలు తాళంకప్పలు పగలగొట్టే కథనాలు నేనెప్పుడూ వినలేదు. లైటార్పిమూలగా చీకట్లో నిలబడ్డాను, లోపల సామాన్లు అటూ ఇటూ కదిలిస్తున్న శబ్దం అవుతూనే వుంది అరగంటసేపు విలుచున్నాను. తలుపులు తెరచు కున్నాయి. నల్లటిముసుగులోవున్న ఎత్తైన మానవాకారం వెలిపలికొచ్చింది.

"దొంగ! దొంగ!" అరిచాను పెద్దగా.

ఆ ఆకారం నాపైకి వచ్చింది. నేనులైటు పైకెత్తాను దాని తలపైన బలంగాకొడదామని, ఆకారం చేతులు రెండూ నాగొంతు చుట్టూ బిగుసు కున్నాయి. లైటుక్రిందపడి పోయింది. నేను కూడా కుప్పలాకూలి పోయాను. నన్నలాగేవదిలేసి ఆకారం వెలుపలకు వెళ్ళిపోయింది.

నేను తేరుకునేందుకు అరగంట పట్టింది. నేనుచూసిన ఆకారం దయ్యాంది కాదు. మనిషిది. అందులో ఏ విధమైన

సందేహంనాకు లేదు. రోజూవచ్చి వెతుకు తున్నాడామనిషి. దేని కోసమయి వుంటుందాని ఆలోచించసాగాను

రాక్షసి బొగ్గు పొడి చేసిచల్లినట్లు చీకటి చిక్కగా అలుము కునివుంది. ఆ ఆకారం మెట్లమీదుగా వెళ్ళినట్లు శబ్దంకాలేదు. మరెటునుంచి వచ్చిందో చూడాలనిపించినా భయంతో ఆ ప్రయత్నం మానుకొని క్రిందికి వచ్చేశాను. తలుపులు గడియ పెట్టుకొని కూర్చున్నాను.

ఆడ దయ్యంతో అల్లాడుతుంటే తోడు దొంగలు కూడా బయలుదేరినందుకు బాగా భయంపుట్టింది.

నిద్రపోకుండా కళ్ళలో ఒత్తులేసుకుని కూర్చున్నాను.

మావారు వేకువఝామున వచ్చారు. తలుపుతట్టారు. తీసి వారిగుండెల పైన పడ్డాను.

"ఏం జరిగింది శాంతా? ఎందుకలా ఇదయిపోతున్నావ్? నన్ను గట్టిగా పొదివి పట్టుకుని అడిగారు.

జరిగింది చెప్పాను.

"అయితే మనం వెంటనే రాయుడుగార్ని కలుసుకుని విష యాలు వివరించడం మంచిది. ఇంటికి ఘట్టి కాపలా పెడతాడు" అన్నారు.

"మనం ఆ దొంగ చిక్కిందాకా పోనీ ఊర్లో ఎక్కడన్నా వుందాం!,, అన్నాను.

"అలాగే!,, అన్నారు.

ఇద్దరం బయలుదేరాం ఊళ్ళోకి

స్టేషన్‌లో రాయుడు కూర్చుని వున్నారు. రకరకాల ఫైళ్ళు పేపరు కటింగులు ముందేసుకుని కూర్చున్నారు.

మావారు నన్ను చెప్పమన్నారు.

మళ్లీరాత్రి నేను గమనించిందంతా చెప్పాను. దాంతోపాటు

అంతకు రెండు మూడు దినాలనుండి కనుపించిన దయ్యం సంగతి కూడా చెప్పాను.

ఆయన తదేకంగా అంతావిని డైరీలో ఏవేవో రాసుకున్నారు. ఆరాత్రి నేనుచూసిన దొంగ ఆకారాన్ని బాగాగుర్తు చేసుకుని, వివరంగా చెప్పమన్నారు. గుర్తున్నంతవరకు చెప్పాను.

అంతలో వెలుపల జీపొచ్చి ఆగింది.

అందులోనుండి ఇద్దరు పోలీసులు ఒకతన్ని వెంటబెట్టు కొచ్చారు.

"నన్నెందుకిక్కడకు రప్పించారు?" వస్తూనే కోపంగా అడిగాడు అతను.

"మిస్టర్‌సుబ్బారావ్! పనుండి రప్పించాను, నువ్వెంత అమాయకంగా నటించినా, కమలను తీసుకొనినువ్వు ఇక్కడికొచ్చి నట్లు సాక్ష్యం దొరికింది. ఇప్పటికయినా నిజం ఒప్పుకో. కమల నేంచేశావుచెప్పు," అన్నాడు రాయుడు.

నేను అతన్ని పరిశీలనగా చూశాను ఎక్కడనో చూచిన గుర్తు. బాగా అతను నన్ను చూశాడు. గుర్తుపట్టి నట్లున్నాడు. మోహం తక్కున క్రిందకు దించుకున్నాడు.

నాకుగుర్తొచ్చింది. స్కూల్‌ఫైనల్‌లోఅతను నాక్లాస్‌మెట్. అందర్నీ అల్లరిపెట్టేవాడు, ఆడపిల్లలకు పేర్లుపెట్టి, అడ్డమైన సంబంధాలు అంటగట్టి గోడలపైన రాయించి నానా గొడవ చేసేవాడు.

"మిస్టర్! నీపేరుసుబ్బారావుకదూ!"అడిగాను.

అతను మాట్లాడలేదు.

అవునమ్మా! అతనిపేరు సుబ్బారావే. ఇంటిపేరు ఊతముక్కల. నీకు తెలుసా ఇతను.

"నాతోపాటు చదువు కున్నాడు."

కంట్రాక్టర్ కనకయ్యకుమార్తెను ఇతనే లేవదీసుకు వచ్చాడని, కంప్లయింటు చేశారు. అరెస్టుచేశాను. తనకు ససేమిరా తెలీదంటున్నాడు. అన్నాడురాయుడుగారు.

''అలాగా!'' అంటూ మావార్ని ప్రక్కకుపిలిచి, రహస్యం చెవిలో చెప్పాను. అసలు ఆతనికి మగతనం లేదన్న విషయం మా వూర్లో అందరికీ తెలుసనీ, మాస్నేహితురాలు వనజను పెండ్లాడితే, ఆమె శోభనం నాటి మొదటిరాత్రి పారిపోయి పుట్టింటికి వచ్చిందని.

ఆయన వెళ్ళి ఆ విషయం రాయుడిగారి చెవిలో ఉదారు సుబ్బారావును రిమాండ్ రూంకు పంపించేశారు. ముగ్గురం కూర్చున్నాం.

''మీారు చెప్పిన క్రొత్త సమాచారం నా వనిని ఇంకా చిక్కుల్లో పడేసిందమ్మా!'' అన్నారు రాయుడుగారు.

''తెలిసిన విషయాన్ని బట్టి చెప్పాను.'' అన్నాను.

''ఆల్ రైట్! మీారు ఊళ్ళోనే వుండండి. నేను ఆ యింటికి కాపలాగా నలుగురు కానిస్టేబుల్స్‌ను పంపుతాను'' అన్నారు రాయుడుగారు.

''అంత భయంగా ఏమీాలేదు లెండి! మీారెటూ మాకు తోడుగా పోలీసుల్ని పంపుతామంటున్నారుగా? అక్కడే వుంటాం!'' చెప్పారు మావారు

నాకు వొళ్ళు మండింది. పనులంటూ ఆయనేమో రాత్రిళ్ళు ఇంటిపట్టున వుండరుగాబట్టి భయపడే ప్రసక్తి వారికి లేదు. ఆ బాధంతా పడుతున్నది నేను. రాయుడిగారి ముందు మంకు పట్టు పట్టి మా వార్ని చిన్న బుచ్చడం ఇష్టం లేక మౌనంగా వుండిపోయాను.

ఆ తర్వాత ఇద్దరం ఇంటికి బయలుదేరాం

నన్ను ఇంట్లో వదిలేసి మావారు మళ్ళీ లాకుల దగ్గరకు వెళ్ళారు. పనులు చక్కబెట్టుకుంటూ వున్నాను.

"అమ్మాయి! శాంతా! ఏంచేస్తున్నావ్?" అంటూ వచ్చింది పేరమ్మ.

"ఏముంది? మామూలు పనే!" అన్నాను.

"దయ్యాలు ఏమంటున్నాయి."

"అవీ, నేనూ' బాగా కలిసిపోయాం!" అంటూ అంతకు ముందు జరిగిన సంఘటనల గురించి చెప్పి, ఆ కమలతో పాటు వచ్చిన మనిషి ఎవరో, ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఈ వూరి నుండి వాళ్ళిద్దరూ తిరిగి వెళ్ళినట్లు ఎవ్వరు కూడా ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు." అన్నాను.

"ఇంతకు ముందే నేను స్టేషనుకు పోయివచ్చాను. అక్కడ అబ్బాయిని చూపించి ఇతనేనాని అడిగారు. అతను కాదు. అ మాటే చెప్పాను." అంది పేరమ్మ.

"రోజూ నీ దగ్గరకు సత్తెప్ప కారీయర్ తీసుకెళ్ళేందుకు వచ్చేవాడు కదూ! ఈ ఇంట్లో దిగినవాళ్ళ గురించి ఏమైనా చెప్పాడా?"

అస్తమానం తాగే వాళ్ళని, ఆమె చిరాకుగా, కోపంగా, వుండేదని, అతనితో అయిష్టంగా ఇక్కడకు వచ్చినట్లుందనీ చెప్తుండేవాడు. కానీ ఆ మాటలు నాకు నమ్మకంలేదు. ఇష్టం లేకుంటే ఇంతదూరం పరాయిమగవాడి వెంట పడుచుపిల్ల ఎలా వస్తుంది. వీడు కుర్ర సన్యాసి వీడికంతే అర్థమయివుంటుందనుకున్నాను." అంది పేరమ్మ.

"ఇంకా ఏం చెప్పాడు?" అడిగాను ఉత్సాహంగా.

"వాడికి డబ్బులు బాగా పడేసేవాడట. మర్చిపోయాను. వాడికో పర్సుకూడా ఇచ్చాడట అతను. దాన్ని జాగ్రత్తగా

చూచుకునేవాడు సత్తెప్ప. నేను చూశాను. వల్లటితోలు పర్సుది అందులో ఫోటో ఏదో వుందిగూడా ఆఁ! గుర్తొచ్చింది! ఫోటో ఎవరిదిరా అంటే పర్సు ఇచ్చిన అయ్యగారిదేనన్నాడు.'' అంది పేరమ్మ.

నాకు ఉత్సాహం ఎక్కువైంది. రాయుడిగారికి ఆ ఫోటో విషయం తెలిస్తే వెతుకుతారు. దొరికిందంటే ఆ గంతకుడిని నిమిషాలమీద పట్టుకోగలడనిపించింది.

మావారొచ్చాక పేరమ్మ చెప్పిన వివరాలు చెప్పి రాయుడు గార్ని కలుసుకొని రమ్మని చెప్తామనుకున్నాను.

పేరమ్మ కాఫీ త్రాగి, నాకు ధైర్యం చెప్పి వెళ్ళిపోయింది.

సత్తెప్ప హత్యకు కారణం నాకు అర్థమైంది. వాడి దగ్గ రున్న పర్సులోవున్న తన ఫోటో సంపాదించుకోవడానికి ఆగంత కుడు వచ్చివుంటాడు. దాన్ని తిరిగి తీసుకున్నా, ఎప్పుడో ఒక ప్పుడు బ్రతికుంటే వాడు గుర్తుపడతాడన్న భయంతో హత్య చేసి వుంటాడనుకున్నాను.

అలాంటప్పుడు కామయ్య కూడా అతన్ని చూశాడు. స్టేషను మాస్టరు చూశాడు. వాళ్ళిద్దర్నీ ఎందుకు వదిలేసి నట్లు. సత్తెప్పకు విధించిన దండన చూసి భయపడి వాళ్ళు నోరు మూసుకుని వుంటారన్న ఆలోచనలో పడ్డాడేమోనని పించింది.

సాయంత్రం వాకిట్లో కుర్చీ వేసుకుని కూర్చున్నాను.

ఎదురుగా వున్న చెట్లు కనిపించాయి. అన్నీ బాదర బంధీ గా పెరిగి వున్నాయి. నాలుగైదు కొబ్బరి మొక్కలు కూడా నాటి వున్నాయి. వాటల్లో ఒకటి ఎండిపోయివుంది. దాన్ని తీయించేద్దామనుకున్నాను.

అంతలో కామయ్య వచ్చాడు.

నిషి బాగా నీరసించిపోయి వున్నాడు. కొడుకు పోయిన విచారం అతన్ని అమితంగా క్రుంగదీసి వుండాలనిపించింది.

"ఏంకావాలి? కామయ్యా!" అడిగాను.

"అయ్యగారు లాకుల దగ్గర వున్నారమ్మా! ఇన్‌స్పెక్టరు గారు కూడా అక్కడే వున్నారు. మధ్యాహ్నం నుంచి తిరుగుతున్నారిద్దరూ. ఫ్లాస్కులో కాఫీ పోయించుకురమ్మన్నారు." అన్నాడు కామయ్యా.

కాఫీ డికాక్షను కూడా లేదు. వెంటనే కలిపి ఇచ్చేందుకు. వెళ్ళి నీళ్ళను మరగబెట్టాలి. అంతా అయ్యేసరికి అరగంటన్నా పడుతుంది. ఈలోగా ఆ కొబ్బరి మొక్క పీకిపారెయ్యమని పురమాయించి లోనికి వెళ్ళాను.

రెండుసార్లు మధ్యలో వచ్చి చూశాను.

కామయ్య గునపంతో తవ్వుతున్నాడు.

కొబ్బరి మొక్క పట్టుకుని గుంజి లాగి వెలుపల పారేశాడు. ఆ విసురులో దాంతో పాటు రెండు ఎముకలు కూడా ఎగిరిపడ్డాయి బయట.

"అమ్మగారూ! అమ్మగారూ!!" అంటూ కేకేశాడు,

"ఏమిటి కామయ్య!" అంటూ పరుగెత్తుకొచ్చాను.

"ఇందులో ఏదో అస్థిపంజరం వుందమ్మా! అన్నాడు.

నేను వెళ్ళి చూశాను. మనిషి తాలుకు పుర్రె కనుపించింది. ఇంకాస్త లోనికి గొయ్యి త్రవ్వమన్నాను. కామయ్య మళ్ళీ పలుగు పుచ్చుకున్నాడు. పది నిముషాలు చుట్టూ త్రవ్వి, పెద్ద అస్థి పంజరాన్ని తీసి వెలుపల వేశాడు.

"అర్జంటుగా వెళ్ళి ఇన్‌స్పెక్టర్ గార్ని, మావార్ని పిల్చుకురా! కాఫీ ఇక్కడే త్రాగుతారు." చెప్పాను.

ఉరుకులు పరుగులపైన వెళ్ళాడు కామయ్య.

అరగంటలో అంతా చేరిపోయారు.

చేతి ఎముకల్ను కదలకుండా అంటిపెట్టి కొన్ని వున్నాయి గాజులు; మెళ్ళో బంగారు లాకెట్ వుంది.

ఊళ్ళోనుండి పోలీసులు జీప్ తెచ్చారు. అస్థి పంజరాన్ని అందులో లోడ్ చేశారు. ఆగుంట ఇంకా త్రవ్వించారు. మరే వస్తువు కనిపించలేదు. కానీ వెండి తాయత్తు చిక్కింది.దాన్ని చూడగానే కామయ్య "ఇది మా సత్తెప్పది బాబు!" అంటూ బోరుమని ఏడ్చాడు.

"అయితే ఇందులోకెలా వచ్చింది?" అడిగాను నేను.

"అదే అయోమయంగావుంది!" అన్నారు మావారు.

రాయుడుగారు ఆలోచిస్తున్నారు. ఎవ్వరితోనూ మాట్లాడలేదు. పోలీసులు మాత్రం అస్థిపంజరాన్ని మెల్లగా జీప్‌లోకి ఎక్కించారు.

రాయుడుగారు వెళ్ళి జీపెక్కారు.

అదికదిలి వెళ్ళిపోయింది. .

నేనూ, కామయ్యా, మావారూ మిగిలాం.

"ఇక్కడ హత్య జరిగింది! అదిమాత్రం ఖాయం!" అన్నారువారు.

"అందుకే రాత్రిళ్ళు దయ్యంతిరగటం!" అన్నాను నేను

"ఇంకరాదా దయ్యం! అస్థిపంజరం తీసేశారుగా!,,

"అది ఆ కమలదేమోనండీ!,, అన్నాను.

"కావచ్చు!," అంటూ లోనికిదారి తీశారు మావారు.

కామయ్యకు ధైర్యంచెప్పి పంపి, నేను లోనికివచ్చాను.

మధ్యాహ్నంమంతా తిరుగుతుండి పోయారు. కామయ్య చెప్పాడు ఎక్కడెక్కడ తిరిగారు?,, అడుగుతూ కూర్చున్నాను.

"రాయుడుగారు అసాధ్యులు! సత్తెప్పను హత్యచేసిన దుర్మా

ర్గుడు ఎలావచ్చి వుంటాడో తెలుసుకొనేందుకు లాకులపైనుండి దాటి, అల్లినగరం తీసుకెళ్ళాడు, అక్కడ వాకబుచేశాం. ఆ సాయంత్రం బస్సులో భీమపురంనుండి ఒకతను దిగాడట. అతను తిన్నగా ఊరుదాటి పొలాలపైన పడ్డాడట. నల్లపాంటు వేసుకుని, తెల్లచొక్కా తొడుక్కుని వున్నాడట. చేతులో చిన్న పెట్టె వుందట.అదేమనిషి రాత్రిఒంటిగంటకువచ్చి బస్స్టాండులో ఆగివున్న బస్‌లో పడుకున్నాడట. డ్రైవరూ, కండక్టరూ, చూశారట అతన్ని. వాళ్ళిద్దరికోసం కబురుచేసి తిరిగి వచ్చేశాం,, అన్నారు.

పేరమ్మ చెప్పిన పర్సు సంగతి చెప్పాను.

విని''ఇందాకే ఆయనకుచెప్తే బాగుండేది!,, అన్నారు.

''తర్వాతవెళ్ళి చెప్పండి. వాడి తాయెత్తు ఆ గుంటలో దొరికింది. అంటే హత్యసంగతి సత్తెప్పకు తెలీకున్నా ఆగంతకుడు అతనిచేతే గుంటత్రవ్వించివుంటాడు. ఆ తర్వాత చీకటిపడ్డాక శవాన్ని తనేస్వయంగా గుంటలోవేసి పూడ్చి వుండాలి!'' అన్నాను

''నువ్వోపెద్ద డిటెక్టివ్‌లా తయారవుతున్నావ్?,, అన్నారు నవ్వుతూ.

నేను క్రెమ్‌సాహిత్యం తెగచదివేదాన్నని వారికి చెప్పడం ఇష్టంలేక ఊరుకున్నాను.

మేమిద్దరం టిఫిన్ చేస్తుండగా మళ్ళీ ఏదోజీప్ వచ్చిఆగిన శబ్దమయింది.

ఇద్దరం లేచి వెలుపలికొచ్చాం!

పోలీస్ వాన్‌కనిపించింది. అందులోనుండి కెమెరావెంళ్ళో వేసుకున్న సూట్‌వాలా లిదరు పోలీసులు ఇంకా ఇదరు సూట్లు వేసుకొన్న వ్యక్తులు దిగారు.

''మిస్టర్ సుధాకరం!'' మావారి ముందుకొచ్చి అన్నాడు

కెమెరామెన్.

"అవును!" మావారు చెప్పడం వినిపించింది.

"ఆ అస్థిపంజరం తీసిన గుంటను ఫోటోలు తీసుకు నెందుకు వచ్చాం. వీరు వ్రేలిముద్రలనిపుణులు." అంటూ ప్రక్కనున్న వార్ని చూపించాడు.

మావారు అందర్నీ వెంటబెట్టుకెళ్ళారు.

నేను ఎదురుగా నిలుచున్నాను.

వ్రేలి ముద్రలు తీసుకునే వాళ్ళు నాదగ్గర కొచ్చి మాకు ఇబ్బంది కాకుంటే కాస్త మా వెంట వచ్చి ఇల్లంతా చూపించ గలరా?" అడిగారు.

మాట్లాడ కుండా వెంట వెళ్ళాను.

దొంగలుపడ్డ ఆరు మాసాలకు కుక్కలు మొరిగినట్లు ఇప్పుడొచ్చి వ్రేలిముద్రలు దొరుకుతాయన్న ఊహ వాళ్ళకేలా కలిగిందో నాకు తట్టలేదు.

కిడికీల అద్దాలు, గోడలు, మొదలైన అన్నింటిపైన రక రకాల పౌడర్లుచల్లి, లావుపాటి అద్దాలుపెట్టి వెతుక్కోసాగారు. ఎక్కడా వాళ్ళకు ఏ వ్రేలిముద్రలూ కనుపించలేదు.

అందరం కొయ్యమెట్లెక్కి పైకి వెళ్ళాం.

స్టోర్‌రూం తలుపు తెరచాను. అందులో జొరబడ్డారు. పదినిముషాల తర్వాత వెలుపలికొచ్చారు. రెండోఅతను రాబోతూ ఆగి, తలపైకెత్తి చూశాడు. మెల్లిగా చెయ్యిపెట్టి లాగాడు.

తను తీసిన వస్తువును తీసి నాకూ, అతని సహచరుడికీ చూడమన్నట్లు చూపించాడు.

చూడగానే నాకు కళ్ళు తిరిగాయి. ఎర్రటి రక్తం ఎండి పోయిన ఏడంగుళాల కత్తి అది.

బహుశా దాంతోనే ఆగంతకుడు హత్యచేసి వుండాలని

అందరం అకనున్నాం.

అందరం క్రిందికొచ్చాం. ఆ కత్తిని మావారుకూడా చూశారు.

పోలీసుబలగం అంతా జీపెక్కి వెళ్ళిపోయింది.

"మొత్తానికిక్కడ దారుణమైన హత్య జరిగినట్లుంది." అన్నారు వారు.

"ఇంకా అనుమానిస్తున్నారేమిటి? నాకు ఆ దయ్యం కనుపించగానే ఇటువంటి ఘోరమేదో జరిగివుండాలనిపించింది. అదే నిజమయింది." అన్నాను.

" అసలు ఆ అమ్మాయిని ఎవరు తీసుకొచ్చిందీ ఇంతా దాకా తెలియలేదు. తీసుకొచ్చి హత్య చెయ్యవలసిన అవసరమే మొచ్చిందో అంతకన్నా అమోమయంగా వుంది!" అన్నారు వారు.

"ఆ రాయుడుగారు పరిశోధిస్తున్నారుగా; త్వరలోనే తేలి పోతుంది." అన్నాను నేను.

మళ్ళీ రెండురోజులు ఏవిధమైన సంఘటనా జరగకుండా మామూలుగా నడిచిపోయాయి. ఆరెండు రాత్రిళ్ళు దయ్యం మాత్రం కనుపించలేదు. మకాం మార్చిందేమోననుకున్నాను.

మూడోరోజు ప్రొద్దున్నే, మావార్ని నన్నూ రమ్మని వార్తవచ్చింది పోలీస్ స్టేషనుకు.

ఏకాయెకిన బయలుదేరి వెళ్ళాం.

కంట్రాక్టరు కనకయ్యను పరిచయం చేశాడు రాయుడు గారు మాకు. ఆయనవెంట ఒక అందమైన యువకుడూ, మరో స్త్రీ వున్నారు. ఆమె బహుశా కనకయ్య భార్య అయివుండాలని ఊహించాను.

రిమాండ్‌లో వున్న సుబ్బారావును కూడా పిల్చుకురమ్మని హెడ్‌కానిస్టేబుల్‌కు చెప్పాడు రాయుడు. అతనగా వచ్చాడు.

కూర్చోమని కుర్చీ చూపించాడు. అందరం కూర్చున్నాం.

రాయుడుగారు గొంతు సవరించుకుని చెప్పటం ప్రారంభించారు.

"కనకయ్యగారి కుమార్తె కమల దారుణంగా ఈ వూరికి దూరంగావున్న పాడుబడ్డ బంగళాలో హత్యగాబడింది. అందుకు సాక్ష్యంగా ఆమె అస్థిపంజరం, దాంతోపాటు దొరికిన గాజులు లాకెట్ వున్నాయి. ఆమె ఎవరో పురుషుడితో ఈ వూరు వచ్చింది. అతనెవరయిందీ మాకు ఇంతదాకా తెలియలేదు. ఎంతో ప్రయత్నించాం. ఏమేమో చేశాం. మా పరిశోధన మొదలెట్టినచోటే వుండిపోయింది.

హత్యజరిగిన తీరును ఎముకలపై కత్తిచేసిన గాట్లను బట్టి ఊహించగలిగాం ఒకటిగాదు, దాదాపు పదిపోట్లు పడ్డాయి. అంతకక్ష అతనికి ఆమెపై ఎందుకు కలిగిందో అర్థంకాలేదు.

ఆమె గతచరిత్ర తోడాం. సుబ్బారావుపై ఆమెకు విపరీతమైన ప్రేమ. అలాగే సుబ్బారావు చెల్లెలు సుభద్రకు కమల అన్నయ్య ఆనంద్‌పైన ప్రేముంది." అంటూ ఆగాడు రాయుడు.

ఆనంద్ కొద్దిగా ఇబ్బందిగా కుర్చీలో కదలటం గమనించాను.

"ఇక్కడ ఆనంద్‌ను కొన్ని ప్రశ్నలడుగుతాను" అంటూ రాయుడు అతనివైపుచూసి.

"సుభద్ర చావుకు కారణం తెలుసా?" అడిగాడు.

"ఆమెనాకు తెలియదు." అన్నాడు ఆనంద్.

"గుడ్! నీకూ తెలీదు ఆమెకు అబార్షన్ చేయించిన చెప్పింది. చూపించింది" అన్నాడు రాయుడు.

"ఏమిటీ?"

"మీరు పేరుతో సుభద్రభర్తగా నువ్వు సంతకంచేసిన డిక్లరేషన్ ఫారమ్. నీ ఫోటో ఆమెదగ్గర ఆల్బంలో దొరికింది. నీవల్లే సుభద్ర చనిపోయినవిషయం సుబ్బారావుకి బహుశా తెలిసుంటుందనుకుంటాను." అన్నాడు రాయుడు.

"దానికీ, మా అమ్మాయి చావుకీ సంబంధమేమిటి?" అడిగాడు కనకయ్య

"ఉందిగాబట్టి ఈ వ్యవహారాలన్నీ వెలుపలకు లాక్కురావలసివచ్చింది." అన్నాడు రాయుడుగారు.

నాకు వింటూంటే చాలా ఉత్సాహంగా ఉంది.

"వాట్ మిస్టర్ సుబ్బారావ్ నిజమేనా?"

సుబ్బారావ్ మౌనంగా తలవంచుకున్నాడు.

"కమల తనను ప్రేమిస్తుందనీ తనంటే పడిచస్తుందనీ కూడా సుబ్బారావుకు తెలుసు. అతనికి తన చెల్లెలి చావుకు కారకుడైన ఆనంద్‌పైన పగ తీర్చుకోవాలనిపించింది. సుభద్ర పైన అతనికున్న ప్రేమ అపారం. అందుకే ఆమెకు అన్యాయం చేసిన ఆనంద్‌పై అపారమైన ద్వేషంకూడా కలిగింది. అందుకు తగిన పథకం తయారుచేశాడు. దాన్ని మేముచెప్పడంకన్న అతనేమాకు చెప్పడం ఉచితం." అంటూ ఆగాడు.

సుబ్బారావు తలెత్తకుండా కూర్చున్నాడు.

మేమంతా వినేందుకు చెవులు రిక్కించుకొనివున్నాం

"చెప్పు" అన్నాడు రాయుడు.

సుబ్బారావు తల వంచేసుకున్నాడు. అతని కళ్ళునిండా నీళ్ళునిండడం నేను గమనించాను.

"నాకు సుభద్ర చావుసంగతి ఎవ్వరూ చెప్పలేదు. ఆమె దయ్యంగామారింది. ప్రతిరాత్రి నాగదికివచ్చి బోరున ఏడు

న్నూకూర్చుంది. ఆమెకు ధైర్యం చెప్పాను కమలక్కూడా అలాంటి స్థితినే తేవాలని నిర్ణయించుకున్నాను. అందుకునేను అప్రయోజకుణ్ణి. దాంతో నా సేహితుడైన అశోక్‌ను సాయం కోరాను.

కమల శీలం కాజెయ్యమని మాత్రమే చెప్పాను. పెళ్ళాడు తానని కమలకు ఆశపెట్టి, ఈ వూరి వెలుపలున్న బంగళాకు వచ్చి ఎదురు చూడమని చెప్పాను. నేనొచ్చి కలుసుకుంటానని చెప్పాను. నా బదులు అశోక్‌ను పంపాను.'' అంటూ ఆగాడు సుబ్బరావు.

పగ తీర్చుకొనేందుకు అతను అనుసరించదలచిన మార్గం వినగానే నాకు భయం పుట్టుకొచ్చింది.

''ఆ అశోక్ పెద్ద దొంగ. 'రెండుసార్లు జైలుకెళ్ళాడు. అమ్మాయిలతో ఆడుకునే జులాయి వెధవ.'' అన్నాడు రాయుడు.

''కానీ అతను స్కూల్ ఫైనల్‌దాకా నాతో చదివాడు. అతని ధైర్యాన్ని ఎప్పుడు మెచ్చుకునే వాణ్ణి. అతనికంతా చెప్పాను. ఎలాగైనా కమలను పాడు చెయ్యమని ప్రోత్సహించాను. ఒప్పుకున్నాడు. అతన్ని వేరే దారిన బంగాళాకు పంపాను. ఆ తర్వాత ఏమయింది నాకు తెలీదు.'' అన్నాడు సుబ్బరావు.

కనకయ్య కళ్ళు ఎరుపెక్కాయి. కోపంగా పైకి లేచాడు.

రాయుడు అతన్ని అదిమి కూర్చోపెట్టి ''అతని చెల్లెలికి జరిగిన అన్యాయం ఒకమారు మీరు తలచుకోండి. మీ ఆవేశం చల్లారుతుంది.'' అన్నాడు రాయుడు.

బల్లపైన టెలిఫోన్ మ్రోగింది.

రాయుడు అందుకొని రెండు నిముషాలు మాట్లాడి ''గుడ్!'' అన్నాడు ఫోన్ పెట్టేసి మా అందరి వైపు చూసి ''అశోక్ దొరికాడు. గాంబ్లింగ్ డెన్‌లో వున్నాడట. అతను

నేరాలు ఒప్పుకున్నాడు.''చెప్పాడు.

''సత్తెప్పను కూడా అతనేనా చంపింది? '' అడిగాను నేను

''అవును. తన్ను గుర్తుపడతాడనీ' తన ఫోటో పోలీసులకి స్తాడనీ భయపడి చేశాడు! '' చెప్పాడు రాయుడు.

''అతను కమలను హత్య చెయ్యవలసిన అవసరం ఏమొచ్చింది? '' అడిగారు మావారు.

''ఆమె బహుశా అశోక్‌ను చూడగానే బిక్కచచ్చి వుంటుంది. తనెందుకువచ్చిందీ. సుబ్బరావు ఎందుకు పంపింది చెప్పి వుంటాడు. ఆమె ప్రతిఘటించి వుంటుంది. దాంతో అతనికి కొపమొచ్చి వుంటుంది. ఆమెను భయపెడదామని కత్తి తీసి వుంటాడు, కమల కలయబడి వుంటుంది.తన్ను తాను రక్షించుకోవడానికి ఆమెను హత్యచేసి వుంటాడు శవాన్ని పూడ్చేసి పెట్టి వచ్చిన దారినే పారిపోయి వుంటాడు.'' అన్నాడు రాయుడు.

అందరం లేచాం.

నేనూ, మావారు ఆ రాత్రికే ఇల్లు ఖాళీచేశాం,

—: ఐపోయింది :—